క్లుప్తంగా

'చలో ఢిల్లీ' కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

గోదావరిఖనిటౌన్: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కరపత్రాలను జిల్లా అధ్యక్షుడు కన్నూరి ధర్మేందర్ మంగళవారం స్థానిక ఎస్సీ ఎస్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్సీ ఉపకులాలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని, ఢిల్లీలో కొత్తగా నిర్మించే పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 4, 5 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు చిలుముల సంతోష్, సోమిడి శ్రీనాథ్, అరికల బద్రి, శనిగరపు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అనర్హత వేటుపై కాంగ్రెస్ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మారం: రాహుల్ గాంధీపై పార్లమెంట్లో అనర్హత వేటును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ కుట్రపూరితంగా కోర్టు ఉత్తర్వులను అమలు చేసి సభ్యత్వాన్ని రద్దు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, మద్దెల రవీందర్, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం గౌడ్, నాయకులు బద్దం నర్సింహారెడ్డి, కాంపెల్లి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్

జ్యోతినగర్: మూడో డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు ఏజీఎం (హెచ్ఆర్) బిజయ్ కుమార్ సిగ్దర్‌కు కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ మంగళవారం వినతిపత్రం అందించారు. మూడో డివిజన్‌లోని పలు ప్రాంతాలు ఎన్టీపీసీ ప్రభావిత, పునరావాస ప్రాంతాలు కాబట్టి సీఎస్సార్ నిధులను కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. అభివృద్ధి కోసం మంజూరు చేసిన రూ.40 లక్షల రూపాయల నిధుల పనులను త్వరలో ప్రారంభించాలని, బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏజీఎం బిజయ్‌కుమార్ సిగ్దర్ సానుకూలంగా స్పందించి నిధులు కేటాయింపునకు హామీ ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు.

మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో తనిఖీ



పరిశీలిస్తున్న జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి

మంథని: పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ మేరాజ్ మహ్మద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలు, రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో అందరూ సమయపాలన పాటించాలన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక వసతులు, ప్రతి రోజు ఇఫ్తార్ ఏర్పాటు చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు సూచించారు. ప్రిన్సిపల్ సరిత, వార్డెన్ హీనా తదితరులు ఉన్నారు.

శ్రీరామనవమికి ఏర్పాట్లు

సుల్తానాబాద్: ఈనెల 30వ తేదీన నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కమిషనర్ రాజశేఖర్ తెలిపారు. పెరిగిద్ద హనుమాండ్ల ఆలయం, పూసాల భక్త మార్కండేయ ఆలయంలో వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పంట నష్టం.. అందేనా పరిహారం?

- అకాల వర్షాలకు ఎలిగేడు మండలంలో దాదాపు 3,500 ఎకరాల్లో నష్టం
- సీఎం కేసీఆర్ ప్రకటించిన పరిహారం చాలదంటున్న రైతులు



ఎలిగేడులో నేలవాలిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న అధికారులు , రైతులు

ఎలిగేడు(పెద్దపల్లి): అకాల వర్షాలకు ఎలిగేడు మండలంలోని వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడి పని చేస్తే చేతికొచ్చే దశలో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సరైన పరిహారం అందించి, ఆదుకోవాలని కోరుతున్నారు.

14,800 ఎకరాల విస్తీర్ణం..

ఎలిగేడు మండలంలో 14,800 ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా 13,399 ఎకరాల్లో వరి, 256 ఎకరాల్లో మొక్కజొన్న, 70 ఎకరాల్లో మామిడి, 20 ఎకరాల్లో కూరగాయలు, 25 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటలను రైతులు సాగు చేశారు. గతేడాది క్వింటాల్ మొక్కజొన్న రూ.2,000 వేల నుంచి రూ.2,600 వరకు ధర పలికింది.

3,318 ఎకరాల్లో వరికి..

మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దాదాపు 3,500 ఎకరాల్లో పంటల నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. వరికి 3,318 ఎకరాల్లో, మొక్కజొన్న 75 ఎకరాల్లో, మామిడి 60 ఎకరాల్లో, కూరగాయల తోటలకు 15 ఎకరాల్లో నష్టం జరిగిందని పేర్కొన్నారు.

పరిహారం పెంచాలి..

ఇటీవల సీఎం కేసీఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఎకరాకు రూ.10 వేల పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. కానీ అన్నదాతలు ఎకరాకు రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టామని, ఈ పరిహారం ఏమాత్రం సరిపోదని అంటున్నారు. ఈ మొత్తాన్ని పెంచాలని కోరుతున్నారు.

నివేదిక పంపించాం



ఎలిగేడు మండలంలో పంట నష్టంపై సర్వే పూర్తి చేశాం. దాదాపు 3,500 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలకు నష్టం జరిగినట్లు అంచనా వేశాం. ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం. రైతులు ఆందోళన చెందొద్దు.

– ఎం.ఉమాపతి, ఏవో, ఎలిగేడు

రైతులను ఆదుకోవాలి



నేను ఐదెకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. పంట కంకి పాలు పోసేదశలో వర్షాలు పడి, పూర్తిగా నేలవాలింది. సీఎం కేసీఆర్ ఇస్తామంటున్న రూ.10 వేలు ఏమాత్రం సరిపోవు. పంట పెట్టుబడిని దృష్టిలో పెట్టుకొని, పరిహారం పెంచాలి.

– కొండ తిరుపతి, రైతు, ధూళికట్ట

నాలుగెకరాల్లో దెబ్బతింది



నేను తొమ్మిది ఎకరాల్లో వరి సాగు చేయగా వర్షాలకు నాలుగెకరాల్లో పంట పూర్తిగా దెబ్బతింది. గతంలో జరిగిన పంట నష్టానికి సంబంధిచి ప్రభుత్వం నుంచి పరిహారం అందలేదు. ఈసారైనా ఇవ్వాలి. అప్పుడే రైతులకు కొంత ఊరటగా ఉంటుంది.

– మారం కొమురయ్య, రైతు, ధూళికట్ట

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పాఠశాల భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రామగుండం: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్ది మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా డిజిటల్ విధానాన్ని ప్రవేశపెడుతున్నారని, దీనిలో భాగంగానే పాత పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయిస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం అంతర్గాం మండల కేంద్రంలోని మన ఊరు –మన బడిలో భాగంగా రూ.ఏడు లక్షల నిధులతో పునరుద్ధరించిన పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో అంతర్గాం జెడ్పీటీసీ ఆముల నారాయణ, ఎంపీపీ దుర్గం విజయ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం.రాచర్ల శ్రీనివాస్, దశరథం, ఎస్ఎంసీ చైర్మన్ లోకనాథం, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి,సర్పంచ్ కుర్ర వెంకటమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు తిరుపతినాయక్, హెచ్‌ఎం.ఇరుగురాల ఓదెలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోల సంతోష్‌గౌడ్ తదితరులున్నారు.

సమాజాన్ని సన్మార్గంలో నడిపించే బాధ్యత టీచర్లదే

గోదావరిఖనిటౌన్: సమాజాన్ని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్థానిక దుర్గానగర్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన గుడ్‌మార్నింగ్ గ్రామర్ స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులను బాధ్యత కలిగిన భావి పౌరులుగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెంట రాజేశ్, బాల రాజ్‌కుమార్, పాఠశాల నిర్వాహకులు అదర్ సండే సమ్మారావు, తిరుపతిరెడ్డి, సమ్మిరెడ్డి, ట్రస్మా బాధ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణంలోని అమర్‌చంద్ కల్యాణమండపంలో 177 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, జెడ్పీటీసీ బండారు రామ్మూర్తి, వైస్‌ఎంపీపీ ముత్యాల రాజయ్య, నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ ఉపయోగించుకోవాలి

జూలపల్లి: గ్రామీణ మహిళలు కుట్టు శిక్షణను ఉపయోగించుకొని ఆర్థికంగా ప్రగతి సాధించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో రెయిన్‌బో స్వచ్ఛంద సంస్థకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ రమాదేవి,సర్పంచ్ నర్సింహ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తోందని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, కంది చొక్కారెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలని దీక్ష



దీక్ష చేస్తున్న బీఎస్పీ నాయకులు

ధర్మారం: టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించి బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం బీఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు గొడుగు ప్రశాంత్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు దీక్షలో కూర్చుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా నక్క విజయ్‌కుమార్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రాలు లీకేజీ కావడం ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అవకతవకలకు కారణకుడైన చైర్మన్‌ను వెంటనే తొలగించి బోర్డును రద్దుచేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ముంజ లీలాగౌడ్, బచ్చల స్వామి, మద్దెల రాజశేఖర్, శైలందర్, అనిల్, ప్రశాంత్, షర్ఫొదీన్, మెడవేని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం మరిన్ని పరికరాలు కొనుగోలు

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌లో ఐకేపీ పథకం ద్వారా రైతుల సౌకర్యం కోసం మరిన్ని పరికరాలు కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప తెలిపారు. మంగళవారం సర్పంచ్ పల్లె ప్రతిమ అధ్వర్యంలో ఏర్పాటు అవగాహన సదస్సులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు, ధాన్యం తరలింపు, నిల్వ వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దర్ముల రాజ సంపత్, సీసీలు ఇందిరా, బత్తుల శంకర్, వీవో అధ్యక్షురాలు మన్నాల ప్రవంతి, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై 'పల్లెబాట'

పాలకుర్తి: మండలంలోని గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి పల్లెబాట చేపట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేశ్ తెలిపారు. మంగళవారం బసంత్‌నగర్ ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. మండలంలో ఎన్నో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పల్లెబాట నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కొయ్యడ శివరాం, కార్పొరేషన్ అధ్యక్షుడు తిరుపతి, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు గాజుల రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జక్కం కవిత, యువకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

హైకోర్టు న్యాయవాదికి సన్మానం

జూలపల్లి: హైకోర్టు న్యాయవాది గొర్రె రమేశ్ జూలపల్లికి వచ్చిన సందర్భంగా ఆల్‌ఇండియా అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మామిడిపెల్లి చంద్ర శేఖర్, యువజన సంఘాల మండల అధ్యక్షుడు కొరెపు సంపత్, నాయకులు ఇంజపురి లింగస్వామి, ఎదుల్ల కనుకయ్య,సీపెల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరిలో తెగులు పరిశీలన

కమాన్‌పూర్:మండలంలోని రొంపికుంట, నాగారం, లింగాల గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంటలో సోకుతున్న మెడవిరుపు, అగ్గితెగులును మంగళవారం ఏవో ప్రమోద్ కుమార్ పరిశీలించారు. సాగు చేసిన వరి ప్రస్తుతం చిరుపొట్ట దశ నుంచి గింజ వేయు దశలో ఉన్నదని మెడవిరుపు, అగ్గితెగులు సోకిన వరి పంటలో గింజ తాలుగా మారుతుందని దీంతో దిగుబడి దగ్గుతుందన్నారు. రైతులు నత్రజని ఎరువులను మోతాదుకి మించి వాడటం, రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం, మబ్బులు రావడం, గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండంతో వరిలో తెలుగు ఏర్పడుతుందన్నారు. నివారణ కోసం రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఏవో వెంట ఏఈవో సురేష్, రైతులున్నారు.

ఆలయానికి బోరు మోటార్ వితరణ

రామగిరి: మండలంలోని రత్నాపూర్ శ్రీ కోదండ రామాలయానికి మంగళవారం గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి కొప్పుల రవీందర్ రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కొప్పుల అనిత దంపతులు బోర్ మోటార్‌ను అందజేశారు. శ్రీసీతారాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అసౌకర్యం కలగకుండా బోర్ మోటార్‌ను అందించినట్లు వారు తెలిపారు. మోటార్‌ను సర్పంచ్ పల్లె ప్రతిమ, ఎంపీటీసీ రాజసంపత్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు, నాయకులు కొవ్వూరి సురేశ్, సందవేన కుమార్, పబ్బ రాజమౌళి,మహేశ్, మేడగొండ తిరుపతి, బెజ్జాల రాజయ్య, మెట్టు రవి, తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంట శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయానికి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ మోటారును అందజేశారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం ఆధ్యక్షుడు తీగెల తిరుపతి, సభ్యులు పాల్గొన్నారు.

నేడు సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట సింగిల్‌విండో సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఉదయం 10.30గంటలకు చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సొసైటీ సీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. సకాలంలో సభ్యులు డైరెక్టర్లు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని సీఈవో పేర్కొన్నారు.

ఏప్రిల్ 4న అభివృద్ధిపై ముఖాముఖీ

మంథని: ఏప్రిల్ 4న మంథని నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుతో ముఖాముఖీ నిర్వహిస్తున్నట్లు విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు.అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, మేధావులు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మారుతి కోరారు.

పోరాడి రాజ్యాధికారం సాధించుకుందాం

రామగుండం: బీసీ జనాభాకు అనుగుణంగా చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని, రాజ్యాధికారాన్ని పోరాడి సాధించుకోవాలని పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి అన్నారు. మంగళవారం తన స్వగృహంలో చలో ఢిల్లీ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాధికారంలో లేని జాతులు అంతరించిపోతున్నాయని, బీసీలు ఏకత్రాటిపై కలిసి వస్తే చట్టసభల్లో రిజర్వేషన్‌కు అనుగుణంగా స్థానాలను దక్కించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్‌గౌడ్, మహిళా ప్రతినిధి బొద్దుల అరుణ, నియోజకవర్గ అధ్యక్షుడు వింజమూరి సురేష్, కందుల పోశం తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు కోట సురేందర్ కోరారు. బీసీ రాజ్యాధికార సాధన ధ్యేయంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి బీసీలు అత్యధిక మంది తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

కుట్ర పూరితంగానే రాహుల్ పార్లమెంట్ సభ్యత్వం రద్దు



దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లిరూరల్: దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌కు వస్తున్న ఆదరణను బీజేపీ ఓర్వలేకపోతోందని, అందుకే రాహుల్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సభ్యత్వ రద్దును నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ ఆఫీసు వద్ద ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష చేపట్టారు. పేదల నుంచి పన్నులు వసూలు చేసి ఆ సొమ్మంతా అదానీ, అంబానీకి దోచిపెట్టేందుకే బీజేపీ ఆరాటపడుతోందన్నారు. కాంగ్రెస్‌ను అణగదొక్కాలనే కుట్రను ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. సీనియర్ నాయకుడు సత్యనారాయణరెడ్డి నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. నాయకులు వేముల రామ్మూర్తి, బి.సురేశ్‌గౌడ్, అన్నయ్యగౌడ్, సారయ్య, రమేశ్‌గౌడ్, ప్రకాశ్‌రావు, శ్రీనివాస్, రాజేశ్వర్‌రెడ్డి, సతీశ్, మస్రత్, మల్లయ్య, తిరుపతిరావు, సంపత్, సుభాష్‌రావు, సర్వర్, సుధాకర్‌రెడ్డి, కల్వల శ్రీనివాస్, అక్బర్‌అలీ, అవినాష్, నెత్తెట్ల కుమార్, శ్రీమాన్, కొమ్ము శ్రీనివాస్, రహీం, పోచాలు తదితరులున్నారు.

తుర్కలమద్దికుంటలో గడపగడపకు..

పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటలో మంగళవారం గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని విజయరమణారావు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రజా, రైతాంగ వ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు.

మంథని ప్రభుత్వాస్పత్రి ఎదుట కార్మికుల ధర్నా



నిరసన వ్యకం చేస్తున్న కార్మికులు

మంథని: పట్టణంలోని సామాజిక వైద్యశాలలో కొన్నేళ్లుగా సేవలందిస్తున్న తమ సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులు వాపోయారు. మంగళవారం మంథనిలోని సామాజిక వైద్యశాల ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, దీంతో తమ ఇంటి అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో సరుకులు లేక పస్తులుండాల్సి పరిస్థితి నెలకొందన్నారు. జీవో ప్రకారం రూ. 15,600 చెల్లించకుండా కేవలం ఐదు వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని, డ్రెస్, ఇతర సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ కంది శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ధర్నాలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్, కార్మికులు శ్రావణ్, చందు, లక్ష్మి, అంజలి, పద్మ, ప్రమీల, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై వెంకటకృష్ణ

ఎలిగేడు: ప్రజలు, యువత మాదకద్రవ్యాలకు, మద్యపానానికి దూరంగా ఉండాలని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. ఎలిగేడు మండల కేంద్రంలో శ్రీవాణి డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో మద్యపానం, మాదకద్రవ్యాలను అరికట్టడంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్య సాధనకు శ్రమించి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, సర్పంచ్ భూర్ల సింధూజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్, అధ్యాపకులు, గ్రామస్తులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు, విద్యార్థినులు

రామగుండం: పౌష్టికాహారంతోనే కిశోర బాలికలు రక్తహీనతను అధిగమించవచ్చని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు అన్నారు. మంగళవారం కమ్యూనిటీ హాల్‌లో పోషణ్ పక్వాడా–పోషణ మాసం పురస్కరించుకుని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై విద్యార్థినులకు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పుష్పలత, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

రామగిరి: మండలంలోని రత్నాపూర్, నాగేపల్లి, పన్నూరు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చిరుధాన్యాలపై అవగాహన నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులు ప్రతిరోజు పోషకాహార పదార్థాలు, చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మ్యాదరవేణి శారద, వైస్ ఎంపీపీ కారపబోయిన శ్రీదేవి, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చిన్నారుల పెరుగుదలపై అవగాహన అవసరం

పెద్దపల్లిరూరల్: చిన్నారులు వయస్సు తగ్గట్టుగా ఎదగాలని, అంగన్‌వాడీ కేంద్రంలో శిశువు పెరుగుదల, బరువు వివరాలను బట్టి తల్లిదండ్రుల్లో అవగాహణ పెంచాలని సీడీపీవో కవిత అన్నారు. పెద్దపల్లి మండలం బొంపల్లి లోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్షోత్సవాలకు హాజరై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అరికిల్ల లక్ష్మయ్య, సూపర్‌వైజర్ ప్రేమలత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమం, ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎంపీటీసీ సువర్ణ అన్నారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులు, పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ఫెర్టిలైజర్‌సిటీ: కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ్ పక్వాడా లో భాగంగా మంగళవారం గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలకు పౌష్టిహారంపై అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: మహిళలు యువత గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే బలంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప ,రాజేశ్వరి అన్నారు. పట్టణంలోని బాలికల హాస్టల్ లో పోషణ మాసం సందర్భంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాజకీయ ఐక్యతకే ఆత్మీయ సమ్మేళనాలు



మాట్లాడుతున్న వేముల రామ్మూర్తి

సుల్తానాబాద్: రాజకీయ ఐక్యత కోసమే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు పద్మశాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రాంమూర్తి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. పద్మశాలీలందరూ వచ్చేనెల 16న నీరుకుల్ల మానేరు వాగు రంగనాయకస్వామి ఆలయం సమీపంలో జరిగే సమ్మేళనంలో కుటుంబసభ్యులతో హాజరు కావాలని పేర్కొన్నారు. సంఘం మండల అధ్యక్షులు గుండా మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలస నీలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, యువత రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, జిల్లా అధ్యక్షుడు మెరుగు యాదగిరి, పట్టణ అధ్యక్షుడు అంబదాస్, నాయకులు పాల్గొన్నారు.